# నిరుద్యోగుల సంక్షేమమే ధ్యేయం

**హన్మకొండ అర్బన్:** నిరుద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, వికలాంగుల సంక్షేమ శాఖ ముత్తినేని వీరయ్య అన్నారు. నగరంలోని దివ్యాంగ బాలుర హోమ్‌లో బొట్ల సురేష్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన దివ్యాంగ పట్టభద్రుల సమావేశంలో వీరయ్య మాట్లాడారు. దేశంలో కోట్లాది మందికి ఉపాధి, ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు. ప్రతి సంవత్సరం 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని బీజేపీ మోసం చేసిందని, బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాలను మార్కెట్‌లో కూరగాయల మాదిరిగా అమ్ముకున్నారని ఆరోపించారు. అలాంటి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు పట్టభద్రుల ఓటు అడిగే హక్కు లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆంగోతు వీరన్న నాయక్, దేవాసోత్ శంకర్ నాయక్, ఎండీ అజీమ్, దూడల శ్రీనివాస్, ప్రశాంత్, కుమారస్వామి పాల్గొన్నారు.



మల్లన్నకు మద్దతు పలుకుతున్న నాయకులు

**మల్లన్నకు మద్దతు ప్రకటించిన సంఘాలు**

**హన్మకొండ:** నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఆయా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో శుక్రవారం తీన్మార్ మల్లన్నకు పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నేతృత్వంలో పీఆర్టీయూ టీజీ, తెలంగాణ గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్, గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్, స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్, రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్, తెలంగాణ సర్వశిక్ష ఉద్యోగుల సంఘం, తెలంగాణ పార్ట్‌టైం వర్కర్స్ అసోసియేషన్, తెలంగాణ తొలితరం ఉద్యమకారుల సంఘం -1969, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అసోసియేషన్ సంఘాలు మద్దతు ప్రకటించాయి.

# గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి

**మడికొండ:** భారతీయ జనతా పార్టీ ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే.అరుణ పిలుపునిచ్చారు. మడికొండలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈసారి ముచ్చటగా మూడవసారి కూడా మోదీ ప్రధాని అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారీ మురళీధర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయ్‌చందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కేశవరెడ్డి, రైతు మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కార్పొరేటర్ మునిగాల సరోజన, పొనగోటి వెంకట్‌రావు, వినోద్, కుమార్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

**మామునూరు:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే.అరుణ పిలుపునిచ్చారు. వరంగల్, ఖమ్మం,



అరుణను సన్మానిస్తున్న నాయకులు

నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతి రెడ్డి అధ్యక్షతన పట్టభద్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే నోటిఫికేషన్లు ఉండవని ఆరోపించారు. అనంతరం మల్లాడి తిరుపతి రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన తేనేటి విందుకు హాజరయ్యారు. కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్‌చార్జ్ మురళీధర్‌గౌడ్, చందుపట్ల దేవేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మల్లాడి రాంరెడ్డి, బన్న ప్రభాకర్, రాజేందర్‌రెడ్డి, ముత్తిరెడ్డి కేశవరెడ్డి, అధ్యాపకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# ప్రజల్లో రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత

**నయీంనగర్:** ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ 6 నెలల్లో ప్రజల వ్యతిరేకతను చూరగొన్నదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి గెలిపించాలని పార్టీ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి జనార్దన్‌గౌడ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు గుర్రాల వినోద్‌కుమార్, జనరల్ సెక్రటరీ శివరాజ్ కోరారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలం అయ్యాయని విమర్శించారు. ఈ క్రమంలో ప్రశ్నించే గొంతుక, ఉన్నత విద్యావంతుడు రాకేష్ రెడ్డి గెలిస్తే గ్రాడ్యుయేట్ల పక్షాన ప్రభుత్వంతో పోరాడుతారని చెప్పారు. కార్యక్రమంలో శ్రీరామ్, వేణు, వసంత్, రంజిత్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

**రాకేష్‌రెడ్డిని గెలిపించాలి**

**హసన్‌పర్తి:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు కరపత్రాల ద్వారా శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. హసన్‌పర్తి మండలానికి చెందిన రాకేష్



నయీంనగర్: మాట్లాడుతున్న జనార్దన్ గౌడ్

రెడ్డిని ఆదరిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో విక్టర్‌బాబు, రామకృష్ణ, సమ్మయ్య, సాయికుమార్, జక్కుల కుమారస్వామి, భగత్, సమ్మయ్య పాల్గొన్నారు.

**టీజీఏ నాయకుల ప్రచారం**

**హన్మకొండ:** బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మోటె చిరంజీవి, రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండలోని ప్రభుత్వ కార్యాలయాల్లో టీజీఏ నాయకులు శుక్రవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో టీజీఏ నాయకులు శివ, గుంటి సతీష్, విజయ్, రాకేష్, శ్రీకాంత్, సత్యపాల్, ప్రేమ్‌సాగర్ రావు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### ఊరెళ్లే ముందు జాగ్రత్త!

**కాజీపేట:** వేసవి సెలవుల నేపథ్యంలో ఇళ్లకు తాళాలు వేసి స్వగ్రామాలు, పర్యటక ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సుధాకర్ రెడ్డి సూచించారు. కాజీపేట పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సెలవుల నేపథ్యంలో ఇప్పటికే పీఎస్ పరిధిలో పెట్రోలింగ్ ముమ్మరం చేసినట్టు తెలిపారు. కాలనీల్లో అనుమానిత వ్యక్తులు తారసపడితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలనే విషయాన్ని కాలనీవాసులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఊరెళ్లే ముందు నమ్మకంగా ఉంటే ఇరుగుపొరుగుకు లేదా బంధువులకు సమాచారం ఇవ్వాలన్నారు. నగదు, విలువైన పత్రాలు, వస్తువులను బ్యాంకుల్లో భద్రపరచుకోవాలని తెలిపారు. ఆపద సమయంలో ప్రజలు 100 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

### పేద మహిళకు ఆర్థిక సాయం



**ఖిలా వరంగల్:** ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతున్న పేదింటి మహిళకు దాతలు ఆర్థిక చేయూతనందించారు. తెలంగాణ బైక్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎండీ.జాఫర్, మెకానిక్‌లు స్పందించి మెకానిక్ సంపత్‌ను పరామర్శించి, ఆయన భార్యకు రూ.15వేలు అందజేశారు. కార్యక్రమంలో మెకానిక్‌లు రాము, బి.సందీప్, దుర్గారావు, సుభాష్, ఉపేందర్, శివ, ఎండీ.సాదిక్, ఎండీ.సలీం తదితరులు పాల్గొన్నారు.

### పార్ట్‌టైం లెక్చరర్ల ఆందోళన

**కేయూ క్యాంపస్:** కాకతీయ యూనివర్సిటీ పరిధిలో వివిధ విభాగాలు, కళాశాలల్లో 16 పీరియడ్‌ల వర్క్ లోడుతో పనిచేస్తున్న పార్ట్‌టైం లెక్చరర్లను కాంట్రాక్టు లెక్చరర్లుగా కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న ఆందోళన శుక్రవారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పరిపాలన భవనం వద్ద కొంత మంది ధర్నా నిర్వహించారు. మరికొందరు హైదరాబాద్‌కు వెళ్లి కేయూ ఇన్‌చార్జ్ వీసీ వాకాటి కరుణను కలిసి తమ సమస్యలను విన్నవించినట్లు సమాచారం. కరుణ హామీ మేరకు ఆందోళనను విరమిస్తున్నట్లు కేయూ పార్ట్‌టైం లెక్చరర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు శుక్రవారం రాత్రి తెలిపారు.

### అశోక్‌కుమార్‌కు బీఎస్పీ మద్దతు



**కాశిబుగ్గ:** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన నాయకుడు పాలకూరి అశోక్‌కుమార్‌కు బీఎస్పీ మద్దతు ఇస్తోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుండాల మదన్‌కుమార్ తెలిపారు. కాశిబుగ్గలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం అశోక్‌కుమార్ అహర్నిశలు పోరాటాలు చేసి జైలు జీవితం గడిపారని గుర్తుచేశారు. అలాంటి వ్యక్తిని చట్టసభలకు పంపాలని పట్టభద్రులకు సూచించారు. సమావేశంలో బీఎస్పీ నాయకులు జన్ను అనిల్, చింత సామ్యెల్, మహేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### మెట్టుగుట్టను సందర్శించిన కామారెడ్డి ఎమ్మెల్యే

**మడికొండ:** మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామిని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్‌కు విచ్చేసిన ఆయన.. రామలింగేశ్వరుడిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, ఎడ్ల అశోక్‌రెడ్డి, కార్పొరేటర్ సరోజన, తాటిరెడ్డి రవీందర్‌రెడ్డి, పొనగోటి వెంకట్‌రావు, దార ధనుంజయ్, ఆకుల శ్రీకాంత్, ముత్తోజు సతీష్, నిఖిల్‌రావు, పిట్టల రమేష్, గడ్డం మహేందర్, వినోద్, కుమార్‌బాబు, మాచర్ల రంజిత్, దువ్వ నవీన్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై నిరసన

**కేయూ క్యాంపస్:** కాకతీయ యూనివర్సిటీ, ఓయూ, ఇతర ప్రభుత్వ యూనివర్సిటీల్లో చదివిన పట్టభద్రులను పల్లీబఠానీలతో పోల్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్.. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని పట్టభద్రులకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు మేడారపు సుధాకర్, తాళ్లపెల్లి నరేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓయూ, కేయూ, ఇతర యూనివర్సిటీల్లో చదివిన వారిలో చాలామంది ఉన్నత స్థానాలకు ఎదిగారని గుర్తుచేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కేటీఆర్



నిరసన తెలుపుతున్న నిరుద్యోగ జేఏసీ బాధ్యులు

ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు మేడపెల్లి ప్రవీణ్, పాలిపాక అనిల్, మాచర్ల అఖిల్, రాజ్‌కుమార్, కోడం సాయిరాం, జోగుకృష్ణ, మహేందర్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

# మానవతారాయ్ వ్యాఖ్యలు సరికావు



సమావేశంలో మాట్లాడుతున్న కొమురయ్య

**కేయూ క్యాంపస్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ నేత మానవతారాయ్ చేసిన వ్యాఖ్యలు సరికావని, రాజకీయ పబ్బం కోసమే ఆయన ఆ వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పాలాకుల కొమురయ్య, కత్తెరపెల్లి దామోదర్, కేయూ ఇన్‌చార్జ్ జెట్టి రాజేందర్ అన్నారు. కేయూలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కేటీఆర్ ఎక్కడా కూడా ప్రభుత్వ యూనివర్సిటీల్లో చదువుకున్న విద్యార్థులను ఉద్దేశించి, వారిని తక్కువచేసి మాట్లాడలేదన్నారు. రాకేష్‌రెడ్డి, తీన్మార్ మల్లన్నల మధ్య వ్యక్తిత్వాన్ని పట్టభద్రులకు తెలిపే క్రమంలోనే బిట్స్ ఫిలానీ, పల్లీబఠానీ అనే మాటలు వాడారని వివరించారు. సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు కందికొండ తిరుపతి, కొనకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్‌కుమార్, రాజశేఖర్, సిద్దు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులకు మార్గదర్శకుడు గిరిప్రసాద్

**న్యూశాయంపేట:** కమ్యూనిస్టులకు మార్గదర్శకుడైన గిరిప్రసాద్ ఆశయాలను కొనసాగించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి.శ్రీనివాస్‌రావు సూచించారు. హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో గిరిప్రసాద్ 27వ వర్ధంతిని జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిప్రసాద్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించిన కమ్యూనిస్టు యోధుడు గిరిప్రసాద్



నివాళులర్పిస్తున్న నాయకులు

అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కర్రె భిక్షపతి, కర్ణాకర్, ఎల్లేశ్, మునిగాల భిక్షపతి, సారంగపాణి, రాజమౌళి, శంకర్, శ్రీనివాస్, నర్సయ్య, పూర్ణచందర్, నాగరాజు, శివ పాల్గొన్నారు.

# పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల సమస్యలు పరిష్కరించాలి



నర్సిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సమగ్ర శిక్ష ఇన్‌స్ట్రక్టర్లు, టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు

**విద్యారణ్యపురి:** సమగ్ర శిక్షలో పనిచేస్తున్న పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల సమస్యలను పరిష్కరించాలని ఇన్‌స్ట్రక్టర్లు కోరారు. ఈమేరకు నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని హనుమకొండలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను ప్రతి సంవత్సరం సమగ్రశిక్ష ఉద్యోగుల మాదిరిగానే ఆటో రెన్యూవల్ చేయాలని, పార్ట్‌టైం నుంచి వృత్తి బోధకులుగా పేరు మార్పు చేయాలని పేర్కొన్నారు. మినిమం టైంస్కేల్ ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల స్ట్రగుల్ కమిటీ బాధ్యులు రుద్రారపు రాజు, బాధ్యులు కాసోజు ఉపేందర్, ఇందిర, టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సుజన్ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# డీబీఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

**హసన్‌పర్తి:** సమాజంలో వివక్షకు గురవుతున్న దళిత, పీడిత, అణగారిన వర్గాలకు దళిత బహుజన ఫ్రంట్ అండగా నిలుస్తోందని డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాౌతు రమేష్‌కుమార్ తెలిపారు. ఈనెల 30న హైదరాబాద్‌లో జరగనున్నడీబీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈమేరకు మహాసభల కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై డీబీఎఫ్ పోరాటాలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, కార్యదర్శి చుంచు



మాట్లాడుతున్న రాౌతు రమేష్‌కుమార్

నరేష్, రాష్ట్ర మహిళా కార్యదర్శి బొర్ర సంపూర్ణ, జిల్లా మహిళా కార్యదర్శి మేకల అనిత, నాయకులు మల్లేశం, రాజు, శ్రీకర్, సుమన్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

**కేయూ క్యాంపస్:** కాకతీయ యూనివర్సిటీలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌బాబును సస్పెండ్ చేయాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు డిమాండ్ చేశారు. ఈమేరకు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీ క్యాంపస్‌లోని భూమిలోనే అశోక్‌బాబు ఇల్లు ఉందని, అతడు భూకబ్జాకు పాల్పడ్డాడని ఆరోపించారు. కార్యక్రమంలో కేయూ ఏబీవీపీ ఇన్‌చార్జ్ నిమ్మల రాజేష్, నాయకులు గట్టు ప్రశాంత్, సాయి, చంద్రశేఖర్, కేయూ ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, లక్ష్మణ్ తదితరులుపాల్గొన్నారు.

## వంగర హెచ్‌ఎం సస్పెన్షన్

**విద్యారణ్యపురి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర జిల్లా ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ఎల్.కరణ్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి ఈ నెల 23న ఉత్తర్వులు జారీచేశారు. కరణ్ ఫోర్జరీ, తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ప్రయోజనాలు పొందారనే ఆరోపణలు చేస్తూ డీటీఎఫ్ రాష్ట్రశాఖ బాధ్యుల ఫిర్యాదు మేరకు ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా సస్పెండ్ చేసినట్లు ఆర్‌జేడీ శుక్రవారం తెలిపారు. కాగా, కరణ్ చేసిన తప్పిదాలు, తప్పుడు పత్రాల సృష్టి వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డీటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భారతి ఒక ప్రకటనలో కోరారు

## క్రిస్టియన్లకు అండగా ఎన్‌సీఆర్‌ఎఫ్

**కాశిబుగ్గ:** క్రిస్టియన్లకు అండగా నేషనల్ క్రిస్టియన్ రైట్స్ ఫెడరేషన్(ఎన్‌సీఆర్‌ఎఫ్) పని చేస్తోందని జాతీయ అధ్యక్షుడు ఈసంపెల్లి అబ్రహం తెలిపారు. ప్రతాప్‌నగర్‌లోని పరిశుద్ధ సవాస ప్రార్థన మందిరంలో సేవకుల సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్లు ఐక్యంగా ఉండాలని సూచించారు. సమావేశంలో ఎన్‌సీఆర్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కర్ణాకర్, ప్రేమ్‌జిత్, కాలేబు, జన్ను థామస్, జూపాక యాకోబ్, యెహోవా, ఎలైజా, నవీన్‌కుమార్, అనిల్‌కుమార్, మధు, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**హన్మకొండ అర్బన్:** పద్మాక్షి కాలనీలోని హనుమద్గిరి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమైనట్లు ఆలయ చైర్మన్ బెండల అర్జున్‌రావు తెలిపారు. ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, ఆరుట్ల రామాచార్యుల ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, నవగ్రహ మండపారాధన, ఉపచార పూజ, గోత్ర నామార్చన నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో హనుమద్గిరి హనుమాన్ దీక్ష అన్నదాన సేవా సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు గందె కృష్ణ, కె.రవికుమార్, సభ్యులు అంబటి నరేందర్, ఎం.మొగులయ్య, దశరథ, సుధాకర్, హనుమాన్ మాలధారులు పాల్గొన్నారు.

## శ్వేతార్క ఆలయంలో సంతోషిమాతకు పూజలు

**కాజీపేట:** కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయ ఆవరణలో సంతోషిమాత ఉత్సవాలను శుక్రవారం నిర్వహించారు. మహిళలు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ఆవరణలోని జ్ఞాన సరస్వతి, అన్నపూర్ణ, గాయత్రీదేవికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలతో పాటు నిత్య పూజలు జరిపించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు రాధాకృష్ణ శర్మ దంపతులు గణపతి పూజ, పుణ్యావాహనం, నవగ్రహ పూజ, కలశపూజ, అగ్ని ప్రతిష్ఠాపనలు జరిపించారు. కలశ స్థాపన తర్వాత 21 మంగళ హారతులు పట్టారు. నిత్య చండీహోమాన్ని సాయికృష్ణశర్మ, చండీ పారాయణాన్ని మణికంఠశర్మ ప్రారంభించారు.

## వైద్య విద్యలో ఎన్‌సీసీ కోటాను పునరుద్ధరించాలి

**హన్మకొండ / హన్మకొండ అర్బన్:** వైద్య విద్య ప్రవేశాల్లో ఒక శాతం ఎన్‌సీసీ కోటాను పునరుద్ధరించాలని రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి, కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల సంజీవ రెడ్డి కోరారు. ఈమేరకు సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని రెడ్డి సంఘం ప్రతినిధులు శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం అందజేశారు.

## ముగిసిన విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరం

**కాజీపేట రూరల్:** కాజీపేట సెయింట్ గ్యాబ్రియల్ హైస్కూల్‌లో విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు శుక్రవారం జరిగాయి. 110 మంది విద్యార్థులకు వివిధ అంశాల్లో నిష్ణాతులైన శిక్షకులు ఇర్ఫాన్, నిఖిల్, మధు, విజేందర్, విజయ్‌కుమార్ సారథ్యంలో వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో గ్యాబ్రియల్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోని పాలిశెట్టి, స్కూల్ పీడీ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# రోగికి మెరుగైన వైద్యం అందించాలి

● ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట మహిళ రోగి బంధువుల ఆందోళన

**కాశిబుగ్గ:** మెరుగైన వైద్యం చేయించాలంటూ మహిళ రోగి బంధువులు, కుమార్తెలు ఓ ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేసిన సంఘటన నగరంలో శుక్రవారం చోటుచేసుకుంది. మహిళ కుమార్తెలు తెలిపిన వివరాల ప్రకారం గిర్మాజీపేటకు చెందిన ఐలోని వాణి (45) కిడ్నీ సమస్యతో బాధపడుతూ నగరంలోని కిడ్నీ వైద్య నిపుణుడు విద్యాధర్ దగ్గరకు వెళ్లగా, ఆయన పరీక్షలు నిర్వహించి కిడ్నీ వాపు వచ్చిందని, సర్జరీ కోసం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. ఈనెల 11న ఆ ఆస్పత్రిలో సర్జరీ నిమిత్తం జాయిన్ అయ్యారు. 12న వైద్యులు సర్జరీ చేయగా, మూడవ రోజు వాంతులు కావడంతో సిటి స్కాన్ చేయగా పెద్ద పేగుకు రంధ్రం పడిందని, ఆమెకు అల్సర్ వచ్చిందని మరో సర్జరీ చేయాలని వైద్యులు తెలిపారు. దాంతో 16న మరో సర్జరీ చేయగా మూడు రోజుల అనంతరం లంగ్స్‌కు ఇన్‌ఫెక్షన్ వచ్చిందని, ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉందని, కిడ్నీలు కూడా పనిచేయడం లేదని పరిస్థితి సీరియస్‌గా ఉందని, హైదరాబాద్ తీసుకెళ్లాలని



ఆందోళన చేస్తున్న రోగి బంధువులు

రోగి బంధువులకు వారు సూచించారు. ఈక్రమంలో సదరు మహిళ రోగి భర్తకు గుండెపోటు రాగా ఆయనకు ఆ ఆస్పత్రిలోనే చికిత్స చేయించారు. వైద్యులు నిర్లక్ష్యంతోనే తమ రోగి పరిస్థితి విషమించిందని మహిళ రోగి బంధువులు, కుమార్తెలు ఆరోపిస్తూ శుక్రవారం ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వైద్యులతో మాట్లాడగా వైద్యం చేస్తామని హామీ ఇచ్చారని మహిళ బంధువులు తెలిపారు. కాగా, ఆస్పత్రి వైద్యులను వివరణ కోరగా వైద్యుల నిర్లక్ష్యం ఏమీ లేదని, 14 రోజులపాటు వైద్యం అందించామని, మరిన్ని వైద్య సేవలు అవసరం కావడంతో హైదరాబాద్‌కు వెళ్లాలని సూచించినట్లు ఆస్పత్రి యాజమాన్యం వివరించింది.

# పోరాటాలతోనే సమసమాజ స్థాపన



నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

**హన్మకొండ:** ప్రజా పోరాటాల ద్వారానే సమ సమాజాన్ని స్థాపించవచ్చని ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి అన్నారు. హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పటేల్ సుధాకర్ రెడ్డి 15వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. తొలుత పటేల్ సుధాకర్ చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన అమరుల త్యాగాలు గొప్పవని కొనియాడారు. దేశంలో ఆధిపత్య వర్గ పాలకులు చేస్తున్న దోపిడీ పాలనకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిగి వేలమంది అమరులయ్యారని, వారిలో కామ్రేడ్ పటేల్ సుధాకర్ రెడ్డి త్యాగం చాలా గొప్పదని గుర్తుచేశారు. సుధాకర్ ఆశయాల కొనసాగింపులో భాగంగా ప్రజలను చైతన్యపరిచి దోపిడీ పాలనను అంతం చేస్తామన్నారు. పటేల్ వనజ, ఆయా సంఘాల నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, సింగారపు అరుణ, సద్గుణ, బీరం రాము, వల్లాల జగన్‌గౌడ్, సూరం నిరంజన్, కేడల ప్రసాద్, ఎడ్ల అర్జున్, దాడబోయిన రాజు, కోటేశ్వరరావు, న్యాయవాదులు జేజే.స్వామి, రంజిత్‌గౌడ్ పాల్గొన్నారు.

# విత్తన అధిక ధరలను అరికట్టాలి


**కాశోజీ సెంటర్:** అధిక ధరలకు విత్తనాలు అమ్ముతున్న షాపుల యజమానులపై వెంటనే చర్య తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం నాయకులతో కలిసి డీఆర్ఓ శ్రీనివాస్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు విత్తనాల దుకాణాల వద్ద బారులు దీరుతున్నారని, దీంతో యజమానులు అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తున్నారని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా విత్తన వ్యాపారుల ఇష్టారాజ్యంగా మారిందని తెలిపారు. మరికొంతమంది నకిలీ విత్తనాలు తయారు చేస్తూ రైతులకు విక్రయిస్తున్నారని అన్నారు. ఆ విత్తనాల



వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

తో వేసిన పంట సుమారు నాలుగు నుంచి 6 నెలల వరకు ఎలాంటి పూతాకాత లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. అప్పటికే రైతులు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, ఊరటి హంసల్‌రెడ్డి, నల్ల విజేందర్‌రెడ్డి, సిరుల రవీందర్, మొకిడే పేరయ్య పాల్గొన్నారు.

# అనుమతి లేని పాఠశాలలపై చర్య తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్‌బీ నాయకులు

**కాశోజీ సెంటర్:** నగరంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్య తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్‌బీ) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు డీఈఓ వాసంతిని వారు శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకుడు మోహన్ మాట్లాడుతూ శివనగర్‌లోని ఏకశిల ఈ-టెక్నో స్కూల్ అనుమతి లేకుండా సీబీఎస్ఈ బోర్డు తగిలించుకుని లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తోందని ఆరోపించారు. తక్షణమే అలాంటి పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. విషయాన్ని సీబీఎస్ఈ దృష్టికి తీసుకెళ్తానని డీఈఓ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, వినయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.